ఇందిరానగర్‌లోని శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహాంకాళి ఆలయం

నవరాత్రి ఉత్సవాలకు ఆలయం ముస్తాబు

రెబ్బెన, అక్టోబర్ 12: మండలంలోని ఇందిరానగర్ గ్రామ పంచాయతీలో కొలువైన శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహాంకాళి ఆలయంలో జరిగే దసరా నవరాత్రి ఉత్సవాలకు ఆలయం ముస్తాబు కావడంతో పాటు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అర్చకుడు దేవర గురువారం వినోద్ తెలిపారు. ఆలయంలో తొమ్మిది రోజుల పాటు పూజలు, అన్నదానాలు, హోమం నిర్వహిస్తామని చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు 15వ తేదీ ఆదివారం శ్రీ బాలా త్రిపుర సుందరీదేవిగా, 16న గాయత్రిదేవిగా, 17 న అన్నపూర్ణదేవిగా, 18న మహాలక్ష్మిదేవిగా, 19న లలిత త్రిపుర సుందరిదేవిగా, 20న సరస్వతిదేవిగా, 21న దుర్గాదేవిగా, 22న మహిషాసురమర్దినిగా, 23న రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

నిత్యావసర సరుకులు అందజేత

వాంకిడి: బాధిత కుటుంబానికి సరుకులు అందజేస్తున్న ఎస్సై సాగర్

వాంకిడి,అక్టోబర్ 12: మండలంలోని ఖేడేగాం,మన్నే గూడ గ్రామాల్లో గురువారం ఎస్ఐ సాగర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల పిడుగుపడి మృతి చెందిన గేడం పద్మబాయి కుటుంబాన్ని పరామర్శించి, ఆమె కుటుంబానికి 50 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులను అందజేశారు. అనంతరం స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, చదువుపై దృష్టిసారించాలని సూచించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ ధనరాజ్, హోంగార్డ్ బలరాం,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

కుమ్రం సూరు వర్ధంతి నిర్వహణ కమిటీ ఎన్నిక

కెరమెరి, అక్టోబర్ 12: మండలంలోని జోడేఘాట్‌లో జరుపుకునే కుమ్రం సూరు 26వ వర్ధంతి నిర్వహణ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిమ కొలాం గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడిగా కుమ్రం మారుతి, అధ్యక్షుడిగా ఆత్రం మానిక్‌రావ్, ఉపాధ్యక్షుడిగా మడవి రాజు, ప్రధాన కార్యదర్శిగా సిడాం ధర్ము, సహాయ కార్యదర్శిగా సిడాం రాజు, సంస్కృతిక కార్యదర్శులుగా ఆత్రం ధర్ము, టేకం మాన్కు, ప్రచార కార్యదర్శులుగా టేకం ప్రవీణ్, ఆత్రం సోనేరావ్, సలహాదారులుగా ఆత్రం భీము, టేకం భీము, సిడాం భీంరావ్, ఆత్రం రాజు ఎన్నికయ్యారు.

వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

చెన్నూర్ , అక్టోబర్ 12: చెన్నూర్ హైస్కూల్ గ్రౌండ్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా వాలీబాల్ అండర్ 14-17 బాల బాలికల సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కొమ్మెర రాధాకృష్ణమూర్తి, ఆర్గనైజర్ పీడీ ఫణిరాజా, కన్వీనర్‌గా ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హమీద్, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ సంబురాలు

కెరమెరి: కేజీబీవీలో బతుకమ్మను పేరుస్తున్న ప్రత్యేకాధికారి మీనా, సిబ్బంది

వాంకిడి : పూలతో బతుకమ్మ పేర్చుతున్న డిగ్రీ కళాశాల విద్యార్థినులు

ఆసిఫాబాద్,అక్టోబర్12: బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడు కలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తీరొక్క పూలను సేకరించి అందంగా బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మను నిమజ్జనం చేశారు.

● కెరమెరి, అక్టోబర్ 12: మండలంలోని మోడి కేజీబీవీలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం నుంచి దసరా సెలవులు కావడంతో కేజీబీవీ ప్రత్యేకాధికారి మీనా సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భ ంగా ఎస్‌వో ఆధ్వర్యంలో సిబ్బంది రకరకాల పూలను సేకరించి బతుకమ్మను పేర్చారు. అనంతరం ముగ్గు వేసిన చోట బతుకమ్మను ఉంచి వివిధ పాటలపై పాఠశాల సిబ్బంది, విద్యార్థినుల కుటుంబసభ్యులతో కలిసి బతుకమ్మ ఆడారు.

● రెబ్బెన, అక్టోబర్ 12: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పలు పాఠశాలలో విద్యార్థులు పూలు సేకరించి అందంగా బతుకమ్మను అలంకరించి పాఠశాలలో ఆవరణలో ఉంచి బతుకమ్మ ఆడుతూ సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులకు దసరా సెలవులు కూడా ప్రారంభం కావడంతో విద్యార్థులు ఆనందంగా ఇంటికి వెళ్లారు.

● మోడల్ డిగ్రీ కళాశాలలో

వాంకిడి, అక్టోబర్ 12: మండలంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మను తయారు చేసి, తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో వస్త్రాలు ధరించి బతుకమ్మ ఆడుతూ సంబురాలు జరుపుకున్నారు.

కెరమెరి: కుటుంబసభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న కేజీబీవీ విద్యార్థినులు

రెబ్బెన : లేతన్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు

వాంకిడి : బతుకమ్మతో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయాలి

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు

జైనూర్,అక్టోబర్ 12: స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్‌ల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ న్ కనకయాదవ్‌రావు, రాష్ట్ర హజ్ కమిటీ మాజీ సభ్యుడు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేరళ గ్రామర్ పాఠశాలలో నిర్వహించిన స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించారు. కేవలం పాఠ్యపుస్తకాల చదువు కాకుండా బాల్యం నుంచి ప్రాక్టికల్ ద్వారా బోధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయి. అందులో మిషన్ భగీరథ ద్వారా కేసీఆర్ గ్రామాలకు అందిస్తున్న నీటి వ్యవస్థ (ప్రాజెక్ట్)అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్‌ఖాన్, ఉప సర్పంచ్ షేక్ అబ్బు, జిల్లా ఆదివాసీ విద్యార్థిసంఘం నాయకుడు కుడ్మెత విశ్వనాథ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గం గారాం, సన్ రైజ్ ఫౌండేషన్ డివిజన్ అధ్యక్షుడు ముజాహిద్, నాయకుడు మూజాహిద్, సయ్యద్ ముఖీన్, దవునే ప్రకాశ్, ఆత్రం రాము, కాంబ్లే అశోక్, శంకర్, పాఠశాల కరస్పాండెంట్ షేక్ జమీల్, ప్రిన్సిపాల్ షేక్ అకీల్, మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వానా కౌసర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నీటితో కరెంటు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును తిలకిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావ్

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బోర్డు సభ్యుడిగా చంద్రమోహన్ గౌడ్

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 12 : ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్, బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. హైదరాబాద్‌లోని ఎఫ్‌సీఐ ప్రాంతీయ కార్యాలయంలో జనరల్ మేనేజర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ నామినేటెడ్ పదవి రెండేండ్ల పాటు కొనసాగనున్నదని ఆయన తెలిపారు.

స్టేట్ టీం కోచ్‌గా జిల్లా వాసి

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 12 : వరంగల్‌లో ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరిగే సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్‌లో పాల్గొనే తెలంగాణ స్టేట్ టీమ్‌కు కోచ్‌గా జిల్లా కేంద్రానికి చెందిన గడప రాజేశ్‌ను నియామిస్తూ స్టేట్ అథ్లెటిక్ సెక్రటరీ సారంగపాణి ఉత్తర్వులు జారీ చేశారు. రాజేశ్ ప్రస్తుతం జింఖానా(సికింద్రాబాద్) గ్రౌండ్‌లో అథ్లెటిక్ కోచ్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

లక్షెట్టిపేట, అక్టోబర్ 12: చదువుపై శ్రద్ధ చూపే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని లక్షెట్టిపేట సీఐ కృష్ణ అన్నారు. బ్రిలియంట్ మోడల్ స్కూల్ యాజమాన్యం గురువారం స్థానిక గురునానక్ గార్డెన్స్‌లో నిర్వహించిన మదర్స్ మీట్ కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదల, చదువు విషయంలో తల్లుల పాత్ర కీలకమైనదన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలను వీక్షించారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఎస్ఐ లక్ష్మణ్, పాఠశాల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సౌజన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.